అసెంబ్లీలో 'వల్లభాపూర్'



చేగుంట, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): వల్లభాపూర్ గ్రామ సమస్యను ఎమ్మెల్యే ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రస్తావించారు. చేగుంట ఉమ్మడి మండలం నుంచి నార్సింగి నూతన మండలంగా ఏర్పడిన సమయంలో నార్సింగి గ్రామపంచాయతీ మధిర గ్రామం అయిన వల్లభాపూర్ నార్సింగ్ మండలంలో కాకుండా చేగుంట మండల పరిధిలోని ఉంది. దీంతో చేగుంటకు.. నార్సింగ్ కాకుండా రెండు మండలాల మధ్య గ్రామ ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలుకున్నారు. నార్సింగి మండలంలోనే వల్లభాపూర్ గ్రామాన్ని విలీనం చేయాలని ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని కోరారు.

బడి లేని ఆవాసాలు.. జిల్లాలో 335

- విద్యా శాఖ ఆధ్వర్యంలో సర్వే

సంగారెడ్డి అర్బన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి జిల్లావ్యాప్తంగా సర్కారు బడులు లేని ఆవాస ప్రాంతాలను గుర్తించేందుకు విద్యాశాఖ చేపట్టిన సర్వే ముగిసింది. ప్రాథమిక పాఠశాలలు లేని ఆవాసాలు 5, ప్రాథమికోన్నత పాఠశాలలు లేనివి 190, ఉన్నత పాఠశాలలు లేనివి 140 గ్రామాలు ఉన్నట్టు తేల్చారు. విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమగ్ర శిక్ష పరిధిలోని సీఆర్‌పీలు క్షేత్ర స్థాయికి వెళ్లి ఈ వివరాలు సేకరించారు. సేకరించిన సమాచారాన్ని ఎంఆర్‌సీల ద్వారా సమగ్ర శిక్ష కార్యాలయానికి పంపించారు. వాస్తవానికి కి.మీ లోపు ప్రాథమిక పాఠశాల, 3 కి.మీ లోపు ప్రాథమికోన్నత పాఠశాల, 5 కి.మీలోపు ఉన్నత పాఠశాల ఉండాలనే నిబంధన ఉన్నాయి. ప్రభుత్వం తాజాగా చేసిన సర్వేతో ఆవాస ప్రాంతాల్లో కొత్తగా సర్కారు బడులు మంజూరు చేస్తుందా? లేక ఇంకేమైనా చర్యలు చేపడుతుందా అని వేచిచూడాల్సిందే.



మొదటి బహుమతికి కూపన్‌ను ఎంపిక చేస్తున్న సెల్‌కాన్ ఐపెక్స్ ప్రైవేట్ లిమిటెట్ ఈడీ రేతినేని మురళీకృష్ణ



డ్రా అనంతరం రెండో బహుమతి పొందిన కూపన్‌ను చూపుతున్న జేఎస్పీ హ్యుందాయ్ సీఈఓ కళ్యాణ్‌సింగ్ చిత్రంలో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వేమూరి ఆదిత్య

ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ డ్రా

విజేతల ఎంపిక

- హైదరాబాద్ యూనిట్‌లో డ్రా
- విజేతలకు ఫోన్ చేసి శుభాకాంక్షలు చెప్పిన అతిథులు
- ప్రథమ బహుమతిగా బైక్ గెలుపొందిన వేణుకృష్ణ



తృతీయ బహుమతికి ఎంపికైన కూపన్‌ను చూపుతున్న చందన బ్రదర్స్ మేనేజింగ్ డైరెక్టర్ జేవీ.సురేష్

హైదరాబాద్ సిటీ, మార్చి 25(ఆంధ్రజ్యోతి): 'ఆంధ్ర జ్యోతి' 22వ వార్షికోత్సవ పురస్కారంలో భాగంగా హైదరాబాద్ యూనిట్‌లో కార్ అండ్ బైక్ రేస్ డ్రా కార్యక్రమాన్ని జూబ్లీహిల్స్‌లోని ఆంధ్రజ్యోతి ప్రధాన కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వేమూరి ఆదిత్య, అడ్వర్టైజ్‌మెంట్ జీఎంలు, సర్క్యులేషన్ సిబ్బంది సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రథమ విజేతను సెల్‌కాన్ ఐపెక్స్ ప్రైవేట్ లిమిటెట్ ఈడీ రేతినేని మురళీకృష్ణ, ద్వితీయ విజేతను జేఎస్పీ హ్యుందాయ్ సీఈఓ కల్యాణ్‌సింగ్ ఠాగూర్, తృతీయ విజేతను చందన బ్రదర్స్ మేనేజింగ్ డైరెక్టర్ జేవీ.సురేష్ డ్రా తీసి ఎంపిక చేశారు. విజేతలకు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రథమ విజేతకు మోటార్ బైక్, ద్వితీయ విజేతకు 185 లీటర్ల రిఫ్రిజిరేటర్, తృతీయ విజేతకు 32 ఇంచుల టీవీ అందజేయనున్నారు. అలాగే మరో 200 మందిని కన్సొలేషన్ బహుమతులకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి అడ్వర్టైజ్‌మెంట్ జీఎంలు శ్రీనివాస్, శివప్రసాద్, సర్క్యులేషన్ సీనియర్ డీజీఎం ప్రసాద్, డిప్యూటీ జనరల్ మేనేజర్ మూర్తి, డీసీఎం రవి, సిబ్బంది పాల్గొన్నారు.

విజేతలు వీరే

ప్రథమ బహుమతి
సొప్పదండి వేణుకృష్ణ, సిద్దిపేట
ద్వితీయ బహుమతి
జి.సువర్ణలక్ష్మి, హైదరాబాద్
తృతీయ బహుమతి
ఎం.చెన్నయ్య, నాగర్‌కర్నూల్

కన్సొలేషన్ బహుమతుల విజేతలు 7

ఇంతకు ముందు, ఇకపైనా ఆంధ్రజ్యోతే



చాలా రోజులుగా మేం 'ఆంధ్రజ్యోతి' పాఠకులుగా ఉన్నాం. పోస్టు ద్వారా కూపన్లను పంపించాం. మొదటి బహుమతిగా బైక్ వచ్చిందని 'ఆంధ్రజ్యోతి' నుంచి ఫోన్ రాగానే చాలా సంతోషం అనిపించింది. వార్తల్లోనే కాదు ఆంధ్రజ్యోతి చేసే ప్రతిపనిలోనూ జెన్యూనిటీ ఉంటుందని అనిపించింది. ఇంతకు ముందు, ఇకపైనా మా ఇంట్లో పత్రిక 'ఆంధ్రజ్యోతి' మాత్రమే.

- సొప్పదండి వేణుకృష్ణ, మొదటి బహుమతి విజేత

ఏబీఎన్-ఆంధ్రజ్యోతి అంటే అభిమానం



ఏబీఎన్-ఆంధ్రజ్యోతి అంటే మా కుటుంబానికి అభిమానం. పదేళ్లుగా పత్రిక చదువుతుంటాను. సంస్థ ఎండీ వేమూరి రాధాకృష్ణ రాసే 'కొత్త పలుకు' ఆసక్తిగా ఉంటుంది. రెండేళ్లుగా లక్కీడ్రా కూపన్లను పంపిస్తున్నాను. ఈ సంవత్సరం రెండో బహుమతి గెలుపొందడం ఆనందంగా ఉంది.

- జి.సువర్ణ లక్ష్మి, హైదరాబాద్

రంజాన్ వేళలు

ఇఫ్తార్: 6:34 (బుధవారం సాయంత్రం) సహర్: 4:53 (గురువారం ఉదయం)

సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు తప్పవు

- సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి
- గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రి ఆకస్మిక తనిఖీ
- ఆలస్యంగా వచ్చిన డాక్టర్లకు షోకాజ్ నోటీసులు
- సుదీర్ఘ కాలంగా హాజరుకాని ఇద్దరు డాక్టర్ల సరెండర్



జీజీహెచ్‌లో హాజరు తనిఖీ చేస్తున్న కలెక్టర్

సంగారెడ్డి అర్బన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : జీజీహెచ్‌లో వైద్యులు, సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు. సంగారెడ్డిలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని మంగళవారం ఆమె తనిఖీ చేశారు. డాక్టర్ల హాజరు పట్టికను పరిశీలించారు. బయోమెట్రిక్ హాజరును పోల్చిచూశారు. ఉదయం 9 గంటల వరకు డాక్టర్లు బయోమెట్రిక్ నమోదు చేయాల్సి ఉండగా, 10 గంటల తర్వాత నమోదు చేయడాన్ని ఆమె గుర్తించారు. పలువురు డాక్టర్లు రేపటి సంతకాలు కూడా అడ్వాన్స్‌గా చేయడాన్ని ఆమె గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. 9.15 తర్వాత వచ్చినవారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. క్యాజువల్ లీవ్స్ ఎక్కువగా వాడిన పది మంది వైద్యులకు కూడా నోటీసులు జారీ చేయాలని సూచించారు. దీర్ఘకాలంగా గైర్హాజరైన ఇద్దరు డాక్టర్లను డీఎంఈకి సరెండర్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మాట్లాడుతూ డాక్టర్లంతా ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆస్పత్రిలో ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. బయోమెట్రిక్ హాజరును పక్కాగా అమలు చేయాల్సిన బాధ్యత హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్, సూపరింటెండెంట్‌దేనని అన్నారు. అనంతరం ఎంసీహెచ్‌లో రోగులు, బాలింతలతో మాట్లాడారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ అనీల్ కుమార్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ సుధామాధురి, ఆర్‌ఎంవోలు వీరాంజనేయులు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

'సదరం' యూడీఐడీ కార్డుల జారీ ట్రయల్ సక్సెస్

సదరం క్యాంపునకు హాజరయ్యే దివ్యాంగులకు యూనిక్ డిసెబిలిటీ ఐడీ(యూడీఐడీ) కార్డుల జారీ ట్రయల్‌ను మంగళవారం సంగారెడ్డిలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నిర్వహించారు. పది మంది దివ్యాంగులను ఆస్పత్రికి పిలిపించి వారి వివరాలను పోర్టల్ నమోదు చేసి పరిశీలించారు. ఈ ప్రక్రియను కలెక్టర్ క్రాంతి స్వయంగా పరిశీలించారు. డీఆర్‌డీవో జ్యోతి, సూపరింటెండెంట్ డా.అనీల్, సిబ్బంది ముఖేష్ తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్ అన్ని మతాలను గౌరవిస్తుంది

- పదేళ్ల పాలనలో మత కలహాలు లేవు
- అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్
- మాజీ మంత్రి హరీశ్‌రావు
- మెదక్‌లో బీఆర్‌ఎస్ ఇఫ్తార్ విందు

మెదక్ కల్చరల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): మానవతా విలువలతో మనిషి ఉన్నతుడిగా మారాలన్నదే రంజాన్ ఉపవాసాల అసలు ఉద్దేశమని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. మెదక్ జిల్లాకేంద్రంలో మంగళవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. గంగా జమునా తెహజీబ్ తెలంగాణ సంస్కృతిలో భాగమన్నారు. ప్రస్తుతం కొందరు మతాల మధ్య విద్వేషం సృష్టించి లాభపడాలని చూస్తున్నారని విమర్శించారు. పదేళ్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో ఏనాడూ మతకలహాలు తలెత్తలేదని అన్నారు. పండుగలేవైనా ప్రజలంతా కలిసికట్టుగా చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల రంజాన్ తోఫా మాయం చేసిందని అన్నారు. తమ పార్టీ ఎప్పటికీ సెక్యులర్ పార్టీ అన్నారు. 30 రోజుల పాటు ఉపవాస దీక్షను చేస్తున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ అధికారం ఉన్నా.. లేకున్నా ప్రజల మధ్యే ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, శేరి సుభాష్‌రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ మల్లికార్జున్‌గౌడ్, బట్టి జగపతి, మామిళ్ల ఆంజనేయులు, జుబేర్, ఫాజిల్, ఫరూక్, ఎహెసాన్, గౌస్ ఖురేషి, సలాం, మధు, రంజిత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి హరీశ్‌రావు

టక్కరి దొంగ..

- సంగారెడ్డి చోరుడి చేతివాటం
- మెడికల్ షాపులే టార్గెట్



సంగారెడ్డిలోని సాగర్ మెడికల్ షాపులో మంగళవారం అర్ధరాత్రి దొంగతనం చేస్తున్న దొంగ

'అనగనగా ఒక దొంగ. ఆ దొంగకు ఒక ప్రత్యేకత ఉంది. సాధారణంగా చాలామంది దొంగలు ఒక చోట దొంగతనం చేస్తే అటువైపు కన్నెత్తికూడా చూడరు. కానీ, ఈ దొంగ మాత్రం దొంగతనం చేసిన చోటనే మళ్లీమళ్లీ దొంగతనానికి ప్రయత్నిస్తుంటాడు. ఒకసారి, రెండోసారి, మూడోసారి ఒకే చోట చొరబడినా.. ఇష్టారాజ్యంగా దొంగతనం చేసినా తన ఆచూకీ కనిపెట్టడం లేదనే ధైర్యమే ఆ దొంగ బలం కావొచ్చు. ఒకసారి సీసీ కెమెరాలు పగలగొట్టి తనకు ఏది దొరికితే అది పట్టుకెళ్తాడు, మరోసారి గల్లాపెట్టెపై గురిపెడతాడు, ఇంకోసారి తలుపులను, కంప్యూటర్లను ధ్వంసం చేస్తాడు. హడావిడి లేకుండా ప్రశాంతంగా తనపని తాను చేసుకొని వెళ్తుంటాడు'. అనగనగా దొంగ అంటే ఇది కథ అనుకునేరు.. అక్షరాల నిజం. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి నడిబొడ్డున, ఎస్పీ క్యాంపు ఆఫీసుకు కూతవేటు దూరాన, కొత్త బస్టాండ్ సమీపంలో నిత్యం వేటాడుతున్న ఒక దొంగోడి కథ ఇది.

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి, మార్చి 25: సంగారెడ్డి కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న సాగర్ మెడికల్ షాపులో ఈనెల 13వ తేదీన అర్ధరాత్రి దొంగతనం జరిగింది. గల్లాపెట్టెలో ఉన్న రూ.15వేలు అపహరించారు. ఇదే రోజు పక్కనే ఉన్న శ్రీకేశవ మెడికల్ షాపులో కూడా సీసీ కెమెరాలు పగలగొట్టి షాపులో చొరబడి ఒక టీవీతోపాటు రూ.300 అపహరించాడు. ఈనెల 19న శ్రీకేశవ మెడికల్ హాల్ తలుపులు, తాళాలు ధ్వంసం చేసి రూ.60వేలు దొంగతనం చేశాడు. 24న అర్ధరాత్రి మళ్లీ సాగర్ మెడికల్ షాపుతోపాటు శ్రీకేశవ షాపు, కొత్త బస్టాండ్ కాంప్లెక్స్‌లో ఉన్న దత్త మెడికల్ షాపులోనూ దొంగ హల్‌చల్ చేశాడు. ఈసారి కంప్యూటర్లు, తలుపులను బద్దలు కొట్టాడు. దొంగనేమో తాళాలు పగలగొట్టడం, తలుపులను ధ్వంసం చేయడం.. దుకాణదారులు మళ్లీ కొత్త తలుపులు, తాళాలు వేసుకోవడం సాధారణమైంది.

పలుమార్లు ఫిర్యాదులు

మొదటిసారి దొంగతనం జరిగినప్పుడు సంగారెడ్డి టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఇరువురు వ్యాపారులు ఫిర్యాదు చేశారు. రెండోసారి దొంగ బీభత్సం సృష్టించినపుడు మళ్లీ ఫిర్యాదు చేశారు. తాజాగా మూడోసారి జరిగిన దొంగతనాలపై కూడా పోలీసులకు సమాచారం ఇచ్చారు. కానీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. మూడుసార్లు ఒకేచోట దొంగతనం జరిగినా రక్షణ కల్పించకపోవడంపై వ్యాపారులు అభద్రతకు లోనవుతున్నారు. ఏ క్షణంలో ఏయే దుకాణాల్లో దొంగతనాలు జరుగుతాయోననే భయానక వాతావరణంలో ప్రస్తుతం కొత్త బస్టాండ్ ఏరియా వ్యాపారులు మదనపడుతున్నారు. ఫిర్యాదులపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారా.. లేదా అని కూడా తమకు సమాచారం లేదని అంటున్నారు.

- ఒకే దుకాణంలో 10 రోజుల్లోనే మూడుసార్లు దోపిడీ
- ఇదే తరహాలో రెండు షాపుల్లోనూ..
- ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం



సాగర్ మెడికల్‌లో 14న దొంగతనం దృశ్యం

ప్రశ్నార్థకంగా నిఘా

వరుస దొంగతనాల నేపథ్యంలో పోలీసు నిఘా వ్యవస్థపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకట్రెండు సార్లు దొంగతనాలు జరిగినా ఆ ఏరియాలో నిఘాను పటిష్ఠం చేయలేదనే విమర్శలు నెలకొన్నాయి. 13వ తేదీన జరిగిన దొంగతనానికి సంబంధించిన సీసీ కెమెరా పుటేజిని వ్యాపారులు పోలీసులకు అందజేశారు. సమయంతోపాటు దొంగ ముఖం, కదలికలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అయినా విచారణ జాప్యం జరుగుతున్నట్లుగా ఉంది. ఓ వైపు ఫిర్యాదులు చేయడం, మరోవైపు పోలీసులు వచ్చి ఘటన స్థలాలను పరిశీలించడం, ఇంకోవైపు మళ్లీమళ్లీ దొంగ అదే ప్రదేశంలో హల్‌చల్ చేయడం చర్చనీయాంశంగా మారింది. జిల్లాకు ఇటీవలనే కొత్త ఎస్పీ పంకజ్ పరితోశ్ బదిలీపై వచ్చారు. చిన్న ఘటనలు జరిగినా ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. ఈ నేపథ్యంలో తమ షాపులను వేటాడుతున్న దొంగ ఆచూకీ కనిపెట్టి తమకు ఉపశమనం కలిగించాలని వ్యాపారులు కోరుతున్నారు.

మల్లన్నగుట్టకు ఉత్సవశోభ

- శివపార్వతుల కల్యాణానికి ముస్తాబు
- నేటి నుంచి మూడు రోజులు ఉత్సవాలు
- నేడు మల్లన్న కల్యాణోత్సవం

7



మల్లన్నగుట్టపై వెలసిన మల్లిఖార్జున ఆలయం

ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి

కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి : మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్



వైద్య సిబ్బందికి సూచనలు చేస్తున్న మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్

శివ్వంపేట, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రమైన శివ్వంపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, కస్తూర్బాగాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించి, ప్రతి నెలా జరుగుతున్న ప్రసవాల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. గర్భిణులు ప్రభుత్వ దవాఖానాకు వచ్చేలా అవగాహన కల్పించాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. ఆస్పత్రిని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు. పురుషుల వార్డును సందర్శించి రోగులను వైద్య సేవలు ఎలా ఉన్నాయని డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారా లేరా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గూడూరులోని కస్తూర్బా గాంధీ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందజేస్తున్న భోజనాన్ని పరిశీలించారు. స్టోర్ రూమ్‌లో పప్పు దినుసులు, కూరగాయల నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన రుచికరమైన పోషకాహారాన్ని విద్యార్థినులకు ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్‌లను పరిశీలించారు, సమయపాలన తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అనంతరం తరగతి గదుల్లో విద్యార్థులకు ప్రశ్నలు అడిగి విద్య సామర్థ్యాలను తెలుసుకున్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, తెలిపారు. ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు గుణాత్మక విద్యతోపాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కస్తూర్బా గాంధీ విద్యాలయం పరిశుభ్రతకు, విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యతపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి సాయి సౌమ్య, డాక్టర్ పవన్, కస్తూర్బా ప్రిన్సిపల్ మంజుల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, కస్తూర్బా పాఠశాల సిబ్బంది ఉన్నారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా...?

మీ కుటుంబ సభ్యులలో మీ బంధుమిత్రులలో మీ సహోద్యోగులలో ఎవరైనా పదవీ విరమణ చేస్తున్నారా..? అయితే వారికి, తీపి గుర్తుగా ఆంధ్రజ్యోతి ద్వారా అందించండి ఆత్మీయ శుభాకాంక్షలు

ఆంధ్రజ్యోతి

అందిస్తోంది సులువైన మార్గం ఉద్యోగవిరమణ ప్రకటనలకు

25% సిటీ /జిల్లా ప్రకటనకు డిస్కౌంట్

15% జోన్ ప్రకటనకు డిస్కౌంట్

ప్రతి ప్రకటనపై GST 5% వర్తిస్తుంది.

సంగారెడ్డి జిల్లా	: 99516 09964
నారాయణఖేడ్	: 97030 18478
మెదక్ జిల్లా	: 97030 18476
సిద్దిపేట జిల్లా	: 99485 05054

సంగారెడ్డి కెనాల్‌పై రైతులతో సమావేశం


రైతుల అభిప్రాయం తెలుసుకుంటున్న ఆర్డీవో

నర్సాపూర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డి కెనాల్ కోసం భూసేకరణ ప్రక్రియ మళ్లీ మొదలైంది. మంగళవారం నర్సాపూర్‌లోని రైతువేదికలో శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్ల గ్రామంలో సంగారెడ్డి కెనాల్ కోసం భూములు కోల్పోతున్న రైతులతో సమావేశం నిర్వహించి వారి నుంచి అభిప్రాయాలతో పాటు అభ్యంతరాలు, ఇతర ఫిర్యాదులు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవోతో పలువురు రైతులు తమకు పరిహారం విషయంలో స్పష్టత ఇవ్వాలని తమకు అన్యాయం చేయవద్దని సూచించారు.

ధ్రువపత్రాల కోసం నిరుద్యోగుల పడిగాపులు

- తహసీల్దార్, మీసేవ కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు
- పత్రాలు జారీ చేయడం లేదని ఆందోళన

కోహీర్/మనోహరాబాద్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : కుల, నివాస ధ్రువపత్రాలు జారీ చేయడం లేదని మండల కేంద్రమైన కోహీర్, మనోహరాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆయా గ్రామాల నిరుద్యోగులు ఆందోళన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ సంక్షేమ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువతీ యువకులకు రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షల ఆర్థిక కార్పొరేషన్ రుణాలను అందించేందుకు నిర్ణయించింది. ఈ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలంటే కచ్చితంగా కుల, ఆదాయ ధ్రువపత్రాలు అవసరం ఉంది. అయితే ధ్రువపత్రాల కోసం మీసేవలో దరఖాస్తు చేసుకుని అప్రూవల్ కోసం తహసీల్దార్ కార్యాలయానికి వస్తే అధికారులు సర్టిఫికెట్లు జారీచేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని నిరుద్యోగులు పేర్కొన్నారు. ఈ విషయమై తహసీల్దార్‌ను వివరణ కోరగా.. సర్వర్ ఎర్రర్ కారణంగా మీసేవ వెబ్‌సైట్ బీజీ ఉండడం వల్ల ధ్రువపత్రాల జారీలో ఆలస్యం అవుతుందని


కుల, ఆదాయ ధ్రువపత్రాలు జారీచేయాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న నిరుద్యోగులు

పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలంలో ధ్రువపత్రాల కోసం ఇటు తహసీల్దార్ కార్యాలయం, అటు మీసేవ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నామని నిరుద్యోగులు వాపోతున్నారు.

చికిత్స పొందుతూ రైతు మృతి


రాజయ్య(ఫైల్)

చేర్యాల, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : బోరు మోటార్‌ను తీస్తుండగా ప్రమాదవశాత్తు బావిలో పడి గాయపడ్డ రైతు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. చేర్యాల మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన చిగురు రాజయ్య(60) తనకున్న భూమితో పాటు మరికొంత భూమిని కౌలుకు తీసుకుని వరి సాగుచేశాడు. భూగర్భ జలాలు అడుగంటడంతో బావిలో నీరులేక సొంత భూమిలో సాగుచేస్తున్న వరి ఎండిపోయింది. కౌలుకు తీసుకున్న పొలంలో బోరుకు మోటారు బిగించుకునేందుకు ఇటీవల బావిలో దిగి మోటార్ వెలికితీస్తుండగా ప్రమాదవశాత్తు జారికింది పడిపోయాడు. దీంతో కుటుంబీకులు ఆస్పత్రిలో చేర్పించగా.. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందాడు. కుటుంబీకులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదుచేయడంతో కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు.

ఉపాధిహామీ కూలీ హఠాన్మరణం


చాందీబీ(ఫైల్)

ఝరాసంగం, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : ఉపాధి హామీ కూలీ హఠాన్మరణం చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం కుప్పానగర్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకున్నది. గ్రామానికి చెందిన చాందీబీ(55) ఉపాధి పనులు ముగించుకుని ఇంటికి వస్తుండగా కళ్లు తిరిగి కిందపడి మృతిచెందింది. ఈ విషయాన్ని ఫీల్డ్ అసిస్టెంట్ ఎంపీడీవో సుధాకర్‌కు సమాచారమందించగా.. అక్కడికి వెళ్లి పరిశీలించగా.. మృతిచెందినట్టు తెలిసింది. మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందేలా చూస్తానని హామీఇచ్చారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు ఉండగా.. ఇద్దరికీ వివాహాలు అయ్యాయి. భర్త రెండేళ్ల క్రితం మృతిచెందాడు.

ఆస్పత్రిని పరిశీలించిన కాయకల్ప బృందం

నాగల్‌గిద్ద, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని కరస్‌గుత్తి 30 పడకల ఆస్పత్రిని సికింద్రాబాద్ ఏరియా వైద్యశాలకు చెందిన కాయకల్ప బృందం మంగళవారం సందర్శించింది. సూపరింటెండెంట్ అనురాధ నేతృత్వంలో నర్సింగ్ ఆఫీసర్ అమ్ములారాణి, డాక్టర్ రాధాక్రిష్ణ, ప్రవీణ్ బృందం ఆస్పత్రి పరిశుభ్రత ఇన్ పేషెంట్‌తో పాటు రోగులకు అందుతున్న వైద్యసేవలు, చికిత్సల గురించి తెలుసుకున్నారు.

రాష్ట్రస్థాయి ఉత్సవాలకు 10 మంది ఎంపిక

మెదక్ అర్బన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ రాష్ట్రస్థాయి ఉత్సవాలకు 10 మంది యువత ఎంపికైనట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.హుస్సేన్ తెలిపారు. యువ ఉత్సవ్-2025లో భాగంగా రెండురోజులుగా జరుగుతున్న జిల్లాస్థాయి యూత్ పార్లమెంట్ ఉత్సవాల్లో మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాలకు చెందిన 150 మంది పాల్గొనగా.. 10 మంది రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వర్షశర్మ(కామారెడ్డి), శ్రావణి(సంగారెడ్డి), రాజ్‌పురోహిత్(మెదక్), హైమావతి(కామారెడ్డి). మౌనిక(సంగారెడ్డి), కసీం(మెదక్), అంజలి(కామారెడ్డి), నవ్యశ్రీ(సంగారెడ్డి), హర్షిణిసౌమ్య(కామారెడ్డి), ప్రజ్వల(సంగారెడ్డి).

అకాల వర్షం. అపార నష్టం

- వందల ఎకరాల్లో నేలకొరిగిన మొక్కజొన్న పంట


సజ్జాపూర్‌లో ఓ రైతు పొలంలో నేలకొరిగిన మొక్కజొన్న పంట

కోహీర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన కోహీర్‌లో సోమవారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. మండలంలోని సజ్జాపూర్, ఖానాపూర్, కోహీర్, బడంపేట తదితర గ్రామాల్లోని వందల ఎకరాల్లో మొక్కజొన్న పంటలు పూర్తిగా నేలకొరిగాయి. పంట చేతికి వచ్చే సమయంలోనే అకాల వర్షానికి నష్టం జరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

మెదక్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డీపీవో యాదయ్య గ్రామాల పంచాయతీ కార్యదర్శులను హెచ్చరించారు. మంగళవారం చిన్నశంకరంపేట మండలంలోని రుద్రారం, చందంపేట గ్రామాలను డీపీవో ఆకస్మికంగా సందర్శించారు. చందంపేటలో వైకుంఠధామం, డ్రైనేజీలు, రుద్రారంలో నర్సరీలో మొక్కలను పరిశీలించి మాట్లాడారరు. అనంతరం గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు.

పదవీ విరమణ అపురూప ఘట్టం

మెదక్ అర్బన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): పదవీ విరమణ ఒక అపురూప ఘట్టమని, ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.హుస్సేన్ పేర్కొన్నారు. మెదక్ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ గణపతి పదవీ విరమణ పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని ఓ గార్డెన్‌లో సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై గణపతి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ప్రవీణ కుమార్, ఏవో అంజాద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,6.00,9.30

ఉగాది మరియు రంజాన్ శుభాకాంక్షలతో
రేపే బ్రహ్మాండమైన విడుదల


సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

ఉగాది మరియు రంజాన్ శుభాకాంక్షలతో
ఈనెల 28న బ్రహ్మాండమైన విడుదల


సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
SVC సంగీత 70 - ఆర్.సి.పురం
SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
SVC శివశక్తి 70 ఎ/సి - కాప్రా
SVC యాదగిరి - సంతోష్‌నగర్
సాయిరాం 70ఎంఎం - మల్కాజిగిరి
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి
కోహార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్

విజయవంతమైన 2వ వారం


దేవి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00
SVC సంగీత - ఆర్.సి.పురం 11.00,2.30,6.30,9.15
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి 70 - కాప్రా 11.00,2.30,6.00,9.30
SVC యాదగిరి - సంతోష్‌నగర్ 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.15,6.30,9.30
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
సాయిరాం 70 - మల్కాజిగిరి 11.00,2.00,6.00,9.00
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

SUPER HIT నేడే చూడండి


సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15
అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00



ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ డ్రాలో పాల్గొన్న సెల్‌కాన్ ఐపెక్స్ ప్రైవేట్ లిమిటెట్ ఈడీ రేతినేని మురళీకృష్ణ, జేఎస్పీ హ్యుందాయ్ సీఈఓ కల్యాణ్‌సింగ్ ఠాగూర్, చందన బ్రదర్స్ మేనేజింగ్ డైరెక్టర్ జేవీ.సురేష్, ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వేమూరి ఆదిత్య, ఆంధ్రజ్యోతి అడ్వటైజ్‌మెంట్ జీఎం శ్రీనివాస్, శివప్రసాద్, సర్క్యులేషన్ సీనియర్ డీజీఎం ప్రసాద్, డిప్యూటీ జనరల్ మేనేజర్ మూర్తి, స్టేట్ బ్యూరో ఇన్‌చార్జి మురళీకృష్ణ

కన్సొలేషన్ విజేతలు వీరే...

సంఖ్య	పేరు	గ్రామం	జిల్లా	సంఖ్య	పేరు	గ్రామం	జిల్లా
1.	ఎస్.శ్రీనివాస్	ముస్త్యాల	సిద్దిపేట	101	జి. మంజుల	వెలికట్ట	సిద్దిపేట
2.	రాఘవేంద్రరావు	ఉప్పల్	హైదరాబాద్	102.	ఎ.రామచంద్రారెడ్డి	చేర్యాల	సిద్దిపేట
3.	అమయా ఫాతిమా	సంగపూర్	సిద్దిపేట	103	బి.అశోక్	గోల్నాక	హైదరాబాద్
4.	మహబూబ్ సుభానా	హయత్‌నగర్	రంగారెడ్డి	104.	వి. లక్ష్మి	కొత్తపేట	హైదరాబాద్
5.	పి. లలితకుమారి	కొత్తపేట	హైదరాబాద్	105	ఎండి. షంషేర్ అలీ	బాలాపూర్	హైదరాబాద్
6.	పి.సంజన	సంగారెడ్డి	సంగారెడ్డి	106	ఎం.డి.విక్టోరియా	లాలాగూడ	హైదరాబాద్
7.	వి. అజయ్‌కుమార్	సికింద్రాబాద్	హైదరాబాద్	107.	బి.నరేష్	తాండూరు	వికారాబాద్
8.	కె.కృష్ణారావు	కొత్తపేట	హైదరాబాద్	108	పి. దీప్తి	పద్మారావునగర్	హైదరాబాద్
9.	వీరేశం శివనూరి	నాగోల్	హైదరాబాద్	109	ఎన్.జితేంద్ర సాయి	షేక్‌పేట్	హైదరాబాద్
10.	సాయిరోహిత్ పాతూరి	మెహిదీపట్నం	హైదరాబాద్	110	జి.అద్వైత్	కొండాపూర్	హైదరాబాద్
11.	ఎం. సార్లకుమారి	ముసారంబాగ్	హైదరాబాద్	111	ఎం. భవిక	బోరబండ	హైదరాబాద్
12.	ఎస్.వెంకటేశ్వరరావు	నిజాంపేట్	హైదరాబాద్	112	కె.శ్రీనివాస్ రెడ్డి	దోమ	వికారాబాద్
13.	ఎం.గణేష్	సిద్దిపేట	సిద్దిపేట	113	గడ్డం సురేఖ	ఎల్కతుర్తి	వరంగల్
14.	సత్యనారాయణ	తుకారాంగేట్	హైదరాబాద్	114	సీహెచ్ చంద్రకథాధర్‌రావు	బేగంపేట	హైదరాబాద్
15.	శేషుపద్మనాభరావు	జహీరాబాద్	సంగారెడ్డి	115	సి.బి. శ్రీ రంగస్వామి	మల్లంపేట	హైదరాబాద్
16.	పాండు రంగారావు	మాదాపూర్	హైదరాబాద్	116	డాక్టర్ నందుల బుచ్చిరామయ్య	మాసబ్‌ట్యాంక్	హైదరాబాద్
17.	బి.శ్రీహరి	దోమలగూడ	హైదరాబాద్	117	కె.బస్వరాజ్	టేక్మాల్	మెదక్
18.	కె. సోమశేఖర్‌రెడ్డి	జగద్గిరిగుట్ట	హైదరాబాద్	118	ఎం.ఆషాలత	గీతానగర్	సంగారెడ్డి
19.	ఎండీ.అబ్దుల్ అలీం	బహదూర్‌పురా	హైదరాబాద్	119	జి.బాలచందర్	ఆందోల్	సంగారెడ్డి
20	శ్రీహన్	మలక్‌పేట	హైదరాబాద్	120	ఎం. రాములు	మెదక్	సిద్దిపేట
21	కె.రామచంద్రరావు	ఎర్రగడ్డ	హైదరాబాద్	121	బి.వి. రమణరావు	అమీర్‌పేట	హైదరాబాద్
22.	వి.సాంబశివరావు	బండ్లగూడ	హైదరాబాద్	122	పి.మహేశ్వరి	మెట్టుగూడ	హైదరాబాద్
23.	పి.స్నేహ	జహీరాబాద్	సంగారెడ్డి	123	పి.కృష్ణమూర్తి	ఖైరతాబాద్	హైదరాబాద్
24.	డాక్టర్ పి.ప్రసాద్ రావు	ఉప్పల్	హైదరాబాద్	124.	యు.సుజాత	రామచంద్రపురం	సంగారెడ్డి
25.	బి. శ్రీహరి	కొంపల్లి	మేడ్చల్	125	ఎ. హిమబిందు	పరిగి	వికారాబాద్
26.	జి.నవీన్	హవేలిఘణపూర్	మెదక్	126	జె.కాశీనాథ్	హాఫీజ్‌పేట్	హైదరాబాద్
27.	వి.నారాయణమ్మ	నాచారం	హైదరాబాద్	127	టి.పార్థీవ్ కృష్ణ	శంషాబాద్	రంగారెడ్డి
28.	పి.లింగంగౌడ్	శివంపేట	మెదక్	128	సి.చంద్రకళ	మెహిదీపట్నం	హైదరాబాద్
29.	ఎం.శ్రీరాములు	ఖైరతాబాద్	హైదరాబాద్	129	టి. వీరేశం	నిజాంపేట	హైదరాబాద్
30.	పి. భార్గవి	సికింద్రాబాద్	హైదరాబాద్	130	ఎండి.సనా	గజ్వేల్	సిద్దిపేట
31.	కె.వెంకటేష్	బోరబండ	హైదరాబాద్	131	డి.ఇందిర	విద్యానగర్	హైదరాబాద్
32.	సీహెచ్. భద్ర	అత్తాపూర్	హైదరాబాద్	132	ఎస్. శేఖర్	హస్తినాపురం	హైదరాబాద్
33.	కె.అమృతరావు	ఇంద్ర కాలనీ	సంగారెడ్డి	133	కె.సిద్దిరెడ్డి	బోడుప్పల్	హైదరాబాద్
34.	కె.వినోద్	సిద్దిపేట	సిద్దిపేట	134	వి. నిత్య	మియాపూర్	హైదరాబాద్
35.	పి. హద్విత	కుత్బుల్లాపూర్	హైదరాబాద్	135	ఇ.నవితిరెడ్డి	షాద్‌నగర్	రంగారెడ్డి
36.	ఎస్. మల్లికార్జున్‌రావు	జగద్గిరిగుట్ట	హైదరాబాద్	136	కె.బాలాగౌడ్	నారాయణఖేడ్	సంగారెడ్డి
37.	కె.సుధాకర్‌రెడ్డి	చైతన్యపురి	హైదరాబాద్	137	టి.లక్ష్మి	ఫిల్మ్‌నగర్	హైదరాబాద్
38.	బి.కస్తూరి దేవి	ఉప్పల్	హైదరాబాద్	138	కె. పున్నం రాజు	అంబర్‌పేట్	హైదరాబాద్
39.	బి. శశిరేఖ	బర్కత్‌పుర	హైదరాబాద్	139	ఎండి. జాఫర్	మేడ్చల్	రంగారెడ్డి
40.	ఎన్. భవిష్యరెడ్డి	ఉప్పల్	హైదరాబాద్	140	ఎం.ప్రత్యూష	పంజాగుట్ట	హైదరాబాద్
41.	టి.హరి ప్రసాద్	గండిపేట	హైదరాబాద్	141	వై.మాధురి	యాప్రాల్	హైదరాబాద్
42.	ఎస్. కృష్ణ	సరూర్‌నగర్	హైదరాబాద్	142	ఎం.కృష్ణ మోహన్	ఖైరతాబాద్	హైదరాబాద్
43.	ఎం.జయలక్ష్మి	అల్వాల్	హైదరాబాద్	143	టి.రామకృష్ణారావు	ఆదిత్యనగర్	హైదరాబాద్
44.	సాబీర్‌పాషా	మల్కాజ్‌గిరి	హైదరాబాద్	144	పి.బాలయ్య	హుస్నాబాద్	సిద్దిపేట
45.	సి.వెంకటేశ్వరరావు	గోల్కొండ	హైదరాబాద్	145	సి. విజయ్‌కుమార్	చేర్యాల	సిద్దిపేట
46.	మహమ్మద్ మదార్	సిద్దిపేట	సిద్దిపేట	146	ఇ.శ్రీకాంత్	రామాయంపేట	మెదక్
47.	జి.సునీత	ముషీరాబాద్	హైదరాబాద్	147	టి.తేజోభాస్కర్	అల్వాల్	హైదరాబాద్
48.	ఎస్‌కే. సమీర్	గజ్వేల్	సిద్దిపేట	148	ఎం.సహస్ర	కులకచర్ల	వికారాబాద్
49.	విధాతరాణి	యూసఫ్‌గూడ	హైదరాబాద్	149	పి. పద్మ	బాలానగర్	హైదరాబాద్
50.	జి. కార్తీక్	షేక్‌పేట	హైదరాబాద్	150	డి. ఆంజనేయులు	ఆమన్‌గల్	రంగారెడ్డి
51.	పి.వర్షిత	సరూర్‌నగర్	హైదరాబాద్	151	జి.సాగర్	హుస్నాబాద్	సిద్దిపేట
52.	మన్విత్	సికింద్రాబాద్	హైదరాబాద్	152	షేక్ కమల్‌బాషా	గోల్కొండ	హైదరాబాద్
53.	వర్షిణి	దమ్మాయిగూడ	మేడ్చల్	153	బి. సోమారెడ్డి	ఫిర్జాదిగూడ	హైదరాబాద్
54.	కేఆర్.రెడ్డి	జీడిమెట్ల	హైదరాబాద్	154	జి.శ్రీదేవి	కొత్తూరు	రంగారెడ్డి
55.	డి.శ్రుతి	ఎస్ఆర్ నగర్	హైదరాబాద్	155	పి.హనుమంత్ రెడ్డి	అబ్దుల్లపూర్‌మెట్	రంగారెడ్డి
56.	పి. సమన్వితరెడ్డి	బోరబండ	హైదరాబాద్	156	వి.ఆధ్యరెడ్డి	నంగునూర్	సిద్దిపేట
57	పి.అనుపమ	అమీర్‌పేట	హైదరాబాద్	157	బి.విద్యాసాగర్	జహీరాబాద్	సంగారెడ్డి
58.	డి. రేఖ	చేర్యాల్	సిద్దిపేట	158	బి.కృష్ణ	గోషామహల్	హైదరాబాద్
59.	కె శ్రీదేవి	సిద్దిపేట	సిద్దిపేట	159	డి.భరత్	షాద్‌నగర్	రంగారెడ్డి
60.	టి.సందీప్	సిద్దిపేట	సిద్దిపేట	160	వి.హేమహర్షిత	నాచారం	హైదరాబాద్
61.	ఎన్. హరిబాబు	కూకట్‌పల్లి	హైదరాబాద్	161	బి.సత్యనారాయణ	పొన్నాల	మేడ్చల్
62.	శ్రీశైలం	షాద్‌నగర్	రంగారెడ్డి	162	బి.నవీన్‌యాదవ్	అల్మాస్‌గూడ	రంగారెడ్డి
63.	ఎస్. సమీరా	రహమత్‌నగర్	హైదరాబాద్	163	ఎం.కార్తీక్	హఫీజ్ నగర్	హైదరాబాద్
64.	జి.వింద్యాప్రకాష్	జవహర్‌నగర్	హైదరాబాద్	164	ఎం. నర్సింహులు	పటాన్‌చెరు	సంగారెడ్డి
65.	వి.నాగపుష్పవతి	గచ్చిబౌలి	హైదరాబాద్	165	ఎం.వినోదమోహన్‌రెడ్డి	మేడ్చల్	మేడ్చల్
66.	జి.రమణ	చందానగర్	హైదరాబాద్	166	సయ్యద్ అమీర్ పీర్	టోలిచౌకి	హైదరాబాద్
67.	కె.లావణ్య	హైదర్షాకోట్	హైదరాబాద్	167	ఎస్.వీరన్న	పోతిరెడ్డిపల్లి	సంగారెడ్డి
68.	ఎ. హనుమంతుడు	దీనదయాళ్‌నగర్	హైదరాబాద్	168	టి.సత్యనారాయణ	నాగోల్	హైదరాబాద్
69.	ఎ.ఫాతిమా	రాజేంద్రనగర్	రంగారెడ్డి	169	జి.శ్యామ్ రావు	కళాసిగూడ	హైదరాబాద్
70.	జి.మహేష్	శంకర్‌పల్లి	రంగారెడ్డి	170	టి.సుశీల	హిమాయత్‌నగర్	హైదరాబాద్
71.	కె.శివవర్షిత	ధరూర్	వికారాబాద్	171	టి.రాధాకృష్ణమూర్తి	చిక్కడపల్లి	హైదరాబాద్
72.	డి.స్వప్న	గజ్వేల్	సిద్దిపేట	172	టి. ఆశ్రిత్ రెడ్డి	ఘట్‌కేసర్	మేడ్చల్
73.	పి.భార్గవి	సికింద్రాబాద్	హైదరాబాద్	173	వి. జయతులసి	సఫిల్‌గూడ	హైదరాబాద్
74.	డి. సవిత	ఎల్‌బీనగర్	హైదరాబాద్	174	జి.అన్విత్	దుబ్బాక	సిద్దిపేట
75.	కె. నేహశ్రీ	బోరబండ	హైదరాబాద్	175	బి.రామచందర్	ఉప్పల్	హైదరాబాద్
76.	డి.వెంకటరమణారెడ్డి	బండ్లగూడ	హైదరాబాద్	176	టి. సమీర్ కుమార్	జీరంగూడ	హైదరాబాద్
77.	జె.సంతోషిమాత	సిద్దిపేట	సిద్దిపేట	177	టి. మల్లేశం	కూకట్‌పల్లి	హైదరాబాద్
78.	కె.నవీన	ఉప్పల్	హైదరాబాద్	178	ఎస్.రహేనా	బోరబండ	హైదరాబాద్
79.	కె.వెంకటేష్	కేశంపేట్	రంగారెడ్డి	179	వై. రాజేశ్వరి	మల్కాజిగిరి	హైదరాబాద్
80.	బి. మోహిత్‌శ్రీసాయితేజ	బాలానగర్	హైదరాబాద్	180	వి. శ్రీదేవి	మోతీనగర్	హైదరాబాద్
81.	యు.రచన	మాదాపూర్	హైదరాబాద్	181	ఎస్. రామస్వామి	నాగారం	మేడ్చల్
82.	ఎస్.రామనాథబాబు	కూకట్‌పల్లి	హైదరాబాద్	182	ఎన్. స్వర్ణకుమారిదేవి	కూకట్‌పల్లి	హైదరాబాద్
83.	డి.గోవిందమ్మ	యూసఫ్‌గూడ	హైదరాబాద్	183	ఎస్.మహేందర్	అల్వాల్	హైదరాబాద్
84.	డాక్టర్ నిహంత్‌రెడ్డి	బాలానగర్	హైదరాబాద్	184	డి.రాజు	హౌసింగ్ బోర్డు	మెదక్
85.	బి.ప్రియరంజన్	హయత్‌నగర్	రంగారెడ్డి	185.	టి.లావణ్య	నేరేడ్‌మెట్	హైదరాబాద్
86.	ఎం. రాజు	చిల్కూరు	రంగారెడ్డి	186	వి.జయశ్రీ	మెదక్	మెదక్
87.	వి. పవన్ కార్తీక్	మియాపూర్	హైదరాబాద్	187	ఎండి. షంషేర్ అలీ	బాలాపూర్	హైదరాబాద్
88.	పి.కనకప్రసాద్	బాలానగర్	హైదరాబాద్	188	ఎం.లక్ష్మి	మల్కాజిగిరి	హైదరాబాద్
89.	టి.వినిత	సిద్దిపేట	సిద్దిపేట	189	సి.నరేష్	మనోహరాబాద్	మెదక్
90.	ఎస్.వీరేశం	ఉప్పల్	హైదరాబాద్	190	సి.రాజ్యలక్ష్మి	బంజారాహిల్స్	హైదరాబాద్
91.	కె.పద్మావతి	మౌలాలి	హైదరాబాద్	191	జి.వైష్ణవి	దుబ్బాక	సిద్దిపేట
92.	పి.ప్రేమలత	ఫిర్జాదిగూడ	హైదరాబాద్	192	మేఘన	సికింద్రాబాద్	హైదరాబాద్
93.	టి.వెంకట నరేంద్రనాథ్	రామంతపూర్	హైదరాబాద్	193	ఎం.సాయిసుజన	కొంపల్లి	మేడ్చల్
94.	కె.లక్ష్మణ్	బాగ్‌అంబర్‌పేట్	హైదరాబాద్	194	కె.సాయిశాంతి	హస్తినాపురం	హైదరాబాద్
95.	కె.రామచంద్రరావు	మారేడ్‌పల్లి	హైదరాబాద్	195	డి.పరమేశ్వర్	రాజేంద్రనగర్	రంగారెడ్డి
96.	కె.లోకేష్	ముసారాంబాగ్	హైదరాబాద్	196	ఎం.అనీష్ రెడ్డి	సంగారెడ్డి	సంగారెడ్డి
97.	ఎ.శంకర్	బాలాపూర్	హైదరాబాద్	197	దేవేందర్	చింతల్	హైదరాబాద్
98.	ఓ. ప్రవీణ్ కుమార్	మోతీనగర్	హైదరాబాద్	198	ఎ.తనిష్క	ఆసిఫ్‌నగర్	హైదరాబాద్
99	కె. మదనాచారి	దమ్మాయిగూడ	మేడ్చల్	199	పి. సత్యనారాయణ	రాంనగర్	సిద్దిపేట
100.	జి.రుద్ర	సదాశివపేట	సంగారెడ్డి	200	రాజు	బోరబండ	హైదరాబాద్

మల్లన్న గుట్టకు ఉత్సవశోభ

- శివపార్వతుల కల్యాణానికి ముస్తాబు
- 48 వార్షికోత్సవానికి సర్వం సిద్ధం
- నేటి నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు
- కన్నుల పండుగగా జరుగనున్న ఉత్సవాలు
- నేడు మల్లన్న కల్యాణోత్సవం



గుట్ట కింది భాగంలో ఉన్న భ్రమరాంబ సహిత మల్లికార్జున ఆలయం



ప్రధాన ఆలయంలో వెలిసిన స్వయంభూ శివలింగం

వెల్దుర్తి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): కొండాకోనల్లో అందమైన ప్రకృతి ఒడిలో వెలసిన బస్వాపూర్ మల్లన్న గుట్ట మల్లిఖార్జున ఆలయం కల్యాణోత్సవానికి సిద్ధమైంది. వెల్దుర్తి మండల పరిధిలోని బస్వాపూర్ శివార్లలో మల్లన్నగుట్టగా పిలుచుకునే కొండపై భారీ రాతి బండ కింద మల్లిఖార్జునుడు లింగ రూపంలో స్వయంభూవుగా వెలియడం ఇక్కడి ప్రత్యేకత. ఈ లింగం ప్రతీ ఏటా పెరుగుతుంటుందని భక్తుల నమ్మకం. ఎగువన ఉన్న గుట్ట పైనుంచి వచ్చే నీటి ధారలతో ఆలయం ఎదుట కొలను ఏర్పడింది. వనమూలికలతో కూడిన ఈ నీటిలో స్నానం చేస్తే రోగాలు నయమవుతాయని భక్తులు నమ్ముతారు. ఈ ఆలయాన్ని 12వ శతాబ్దంలో నందికొండ ప్రాంతానికి చెందిన మహాశిల్పి నాగయ్య నిర్మించారని ఆనవాళ్ల ద్వారా గుర్తించారు. ఇదే ప్రాంగణంలో రాధాకృష్ణుల ఆలయం కూడా ఉండటం విశేషం. దుర్గమమైన అటవీ ప్రాంతంలో ఉన్న ఈ ఆలయం ఎదుట అప్పటల్లో బసవారాధ్య సిద్ధుడు గ్రామాన్ని నెలకొల్పగా ఆయన పేరిట బస్వాపూర్‌గా పిలువబడుతుందని స్థలపురాణం ప్రచారంలో ఉంది. అప్పట్లో ఇక్కడ స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించేవారు. కాలక్రమంలో ఉత్సవాలు ఆగిపోగా.. 48 సంవత్సరాల క్రితం నుంచి ఉత్సవాలను తిరిగి ప్రారంభించారు.



ఆలయం ఎదుట కోనేరు

మూడు రోజుల ఉత్సవాలు

నేటి నుంచి మూడు రోజుల పాటు జాతర ఉత్సవాలను నిర్వహించడానికి ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది. నేడు గణపతి పూజ, పుణ్యాహవాచనము, అఖండ దీపస్థాపన, దేవతా ఆవాహనము, కలశ స్థాపన, అగ్నిప్రతిష్ఠ, గణపతి పూజల, పూర్ణాహుతి, రేపు ప్రత్యేక పూజలు, భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం, పల్లకీసేవ, బోనాలు, సాంస్కృతి కార్యక్రమాలు, అఖండ భజన, 28న రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ఆలయానికి ప్రధాన రహదారులు

బస్వాపూర్ శివార్లలో మల్లన్నగుట్ట ఆలయం హైదరాబాద్‌కు 75 కిలో మీటర్లు, మెదక్‌కు 25, నర్సాపూర్‌కు 26, వెల్దుర్తి పట్టణానికి 4 కిలోమీటర్ల దూరంలో వెల్దుర్తి, నర్సాపూర్ ప్రధాన రహదారి పక్కన ఉంది. హైదరాబాద్ నుంచి తూప్రాన్, వెల్దుర్తి మీదిగా.. మెదక్ నుంచి వెల్దుర్తి మీదిగా.. నర్సాపూర్ నుంచి కుకునూర్ మీదిగా ఆలయానికి చేరుకోవచ్చు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు

మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

చేర్యాల, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): పేదోడికి అం డగా నిలిచి ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ చిత్తశుద్ధితో పోరాడుతోందని, సూర్యచంద్రులున్నంతకాలం ఎర్రజెండా రెపరెపలాడుతుందని ఆ పార్టీ జాతీయ కార్యవర్గసభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. సీపీఐ వంద వసంతాల వేడుకల సందర్భంగా మంగళవారం చేర్యాల గాంధీచౌక్ నుంచి అంగడిబజారు వరకు పార్టీ శ్రేణులతో ర్యాలీ నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యవర్గసభ్యుడు అందె అశోక్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. భూమి కోసం, భుక్తికోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం సీపీఐ పోరాడుతుందన్నారు. త్యాగాల చరిత్ర సీపీఐ సొంతమన్నారు. దున్నేవాడికి భూమి హక్కుల కోసం జరిపిన పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేశారని, 5వేల గ్రామాలు రాజరిక పాలనకు విముక్తి కలిగిందన్నారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా పోరాట విరామమెరుగలేదన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మందపవన్, జనగామ జిల్లా కార్యదర్శి రాజారెడ్డి, నాయకులు గడిపె మల్లేశ్, బట్టు దయానందరెడ్డి, అందె అశోక్, జాగిరి సత్యనారాయణ, ఎడల వనేశ్, కిష్టాపురం లక్ష్మణ్, జేరిపోతుల జనార్ధన్, ఈరు భూమయ్య, కుడిక్యాల బాలమోహన్, గూడ పద్మ, రామగల్ల నరేశ్, ఉడుత సత్యనారాయణ పాల్గొన్నారు.

ఏటీఎం కార్డు మార్చి రూ.25 వేల విత్‌డ్రా

వ్యక్తిని ఏమార్చి మోసగించిన కేటుగాళ్లు

దుండగుల ఆచూకీ చెబితే రివార్డ్



పోలీసులు విడుదల చేసిన నిందితుల ఫొటోలు

మెదక్ అర్బన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఏటీఎం సెంటర్‌కు డబ్బులు డ్రా చేయడానికి వచ్చిన వ్యక్తిని ఏమార్చి రూ. 25వేలు డ్రా చేసిన కేటుగాళ్ల వ్యవహారం జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. మెదక్‌లోని యూనియన్ బ్యాంక్ ఏటీఎం వద్దకు మంగళవారం ఓ వ్యక్తి డబ్బులు డ్రా చేయడానికి వచ్చాడు. కార్డును ఉపయోగించి డబ్బులు తీయడం ఎలాగో తెలియని ఆ వ్యక్తి పక్కనున్న వారి సాయం కోరాడు. సాయం చేసినట్లు నటించిన కేటుగాళ్లు బురిడీ కొట్టించి అతని కళ్లముందే కార్డు మార్చేశాడు. ఆ తర్వాత కొట్టేసిన కార్డుతో అక్కడి నుంచి ఉడాయించారు. ఆ కార్డును ఉపయోగించి బాధితుడి ఖాతా నుంచి రూ.25 వేలు నగదును డ్రా చేశారు. మోసపోయిన విషయం ఆ తర్వాత గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఏటీఎం సెంటర్ వద్ద ఉన్న సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా మోసగాళ్లను ఫోటోలను రిలీజ్ చేశారు. కేటుగాళ్ల ఆచూకీ తెలిస్తే 87126 57913, 87126 57878 నంబర్లకు సమాచారం ఇవ్వాలని, దుండగులను పట్టించిన వారి రివార్డ్ అందజేస్తామని పట్టణ సీఐ నాగరాజు ప్రకటించారు.



మాట్లాడుతున్న ఎంపీటీసీ ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు పాండు

ఏడాదిలో రూ.3.50 కోట్లు మంజూరు

మునిపల్లి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి.. కాంగ్రెస్ కేవలం ఒక్క ఏడాదిలోనే చేసి చూపించిందని ఎంపీటీసీ ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ బుర్కల పాండు అన్నారు. మంగళవారం మండలంలోని బుదేరా చౌరస్తాలో నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. మంత్రి దామోదర్ రాజనర్సింహా సహకారంతో మునిపల్లి మండలానికి 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 3.50కోట్లను మంజూరు చేసి మండలంలో సీసీరోడ్డు, మురికి కాలువలు, పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా, మండల పంచాయతీ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ హయాంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతామని వివరించారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల మాజీ కో ఆప్షన్ సభ్యుడు రహీం, కాంగ్రెస్ నాయకులు మల్లేశం, అమరేశ్వర్ తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

మాసాయిపేట, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): మాసాయిపేట గ్రామం వద్ద జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం రోడ్డు దాటుతున్న ఓ యువతిని అతివేగంగా వస్తున్న ప్రైవేటు ట్రావెల్ బస్సు అతివేగంగా ఢీ ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది చేగుంట ఎస్సై చైతన్యకుమార్‌రెడ్డి కథనం ప్రకారం.. కామారెడ్డి మండలం ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన వడ్డెర సాయవ్వ (45) తూప్రాన్‌లోని తమ బంధువుల వద్దకు మంగళవారం ఉదయం రైలు ద్వారా వచ్చి స్టేషన్ మాసాయిపేటకు వచ్చింది. అక్కడ జాతీయ రహదారిని దాటుతుండగా, వేగంగా వస్తున్న ఆరెంజ్ ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీ కొంది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చైతన్యకుమార్‌రెడ్డి తెలిపారు.

హరీశ్‌కు మల్లన్నసాగర్ భూనిర్వాసితుల లేఖ

గజ్వేల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి హరీశ్‌రావుకు మల్లన్నసాగర్ భూనిర్వాసితులు హయతోద్దీన్ లేఖరాశారు. సోమవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడిన మాటలను లేఖలో ఖండించారు. తన నియోజకవర్గంలోని కొచ్చగుట్టపల్లి, గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపోచమ్మసాగర్ భూనిర్వాసితుల అంశాలపై మాట్లాడకుండా గజ్వేల్‌కు వచ్చిన ప్రతిసారి మల్లన్నసాగర్ అంశంపైనే మాట్లాడడాన్ని తప్పుబట్టారు. రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకం ఉందని, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి దామోదర్‌లు తమ సమస్యలను పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.



శ్రీరామ మందిర నిర్మాణం కోసం వినతిపత్రాన్ని అందజేస్తున్న గ్రామస్థులు

రామమందిర నిర్మాణానికి అనుమతులు

చిన్నశంకరంపేట, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎస్ కొండాపూర్ గ్రామ శివారు ఏడిపల్ల అటవీప్రాంతంలో శ్రీరాముని మందిర నిర్మాణానికి అధికారులు అనుమతి ఇవ్వాలని గ్రామస్థులు కోరారు. ఈ మేరకు తాము తీర్మానం చేసుకున్న ప్రతులను వారికి అందజేవారు. మంగళవారం గ్రామస్థులు అటవీశాఖ, డీఎస్పీ, సీఐ, ఎస్సై, ఇతర అధికారులకు సదరు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్నేళ్లుగా ఇక్కడ శ్రీరాముని విగ్రహం ఏర్పాటు చేసి పూజలు చేస్తున్నామని, ఆలయ నిర్మాణానికి సహకరించాలని అధికారులను కోరారు. ఈ మేరకు గ్రామస్థులంతా తీర్మానం చేశామన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు రాజు, శంకర్, సందీప్, శేఖర్, నర్సింహులు, మహేందర్, రవి, వెంకటేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్‌కు ప్రత్యేక ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్


భవనం పరిశీలించిన ఎమ్మెల్యే



భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

అమీన్‌పూర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): అమీన్‌పూర్ మండలానికి ప్రత్యేక ఎక్సైజ్ పోలీసు స్టేషన్ మంజూరు చేస్తూ రాష్ట్ర ఎక్సైజ్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు పటాన్‌చెరు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న అమీన్‌పూర్ మండలాన్ని పునర్విభజిస్తూ ప్రత్యేక ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ మంజూరు అయింది. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, మున్సిపల్, ఎక్సైజ్ అధికారులు స్టేషన్ ఏర్పాటు చేసేందుకు భవనాన్ని పరిశీలించారు. మండల పరిధిలోని కిష్టారెడ్డిపేటలో పాత పంచాయతీ కార్యాలయ భవనంలో ఎక్సైజ్‌స్టేషన్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇకపై కొత్త ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోకి అమీన్‌పూర్, రామచంద్రాపురం మండలాలు వస్తాయన్నారు. ఏప్రిల్ 1 నుంచి ఎక్సైజ్ స్టేషన్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయన్నారు. ఆయన వెంట ఎక్సైజ్ సీఐ పరమేశ్వర్‌గౌడ్, జెడ్పీటీసీ సభ్యుడు సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఈర్ల దేవానంద్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ నందారంనర్సింహగౌడ్, మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి, ఏఈ ప్రవీన్ తదితరులున్నారు.

పొలంపల్లిలో థాయిలాండ్ బృందం పర్యటన



చేగుంట, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పొలంపల్లి గ్రామంలో థాయిలాండ్ బృందం పర్యటించింది. సింజట విత్తన కంపెనీకి చెందిన ఈ బృందం తాము సరఫరా చేస్తున్న గ్లౌజ్, హెల్మెట్, క్యాప్, స్ప్రే మౌత్ లాంటి పరికరాలను రైతులకు, కంపెనీలో పని చేస్తున్న వారికి సక్రమంగా అందుతున్నాయా లేదా అని వారు అడిగి తెలుసుకున్నారు. తమ గ్రామంలో బస్ షెల్టర్ శిథిలావస్థలో ఉందని ఈ సందర్భంగా గ్రామస్థులు కొందరు బృందం దృష్టికి తీసుకెళ్లగా, బస్ షెల్టర్ ఏర్పాటు చేస్తామని బృందంలోని సభ్యులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో థాయిలాండ్ బృందంతో పాటు ఇండియా పేరెంట్స్ సీడ్ మేనేజర్‌లు వేణుగోపాల్, సుధీర్ బైట్ల, హైదరాబాద్ మేనేజర్లు సత్తిరెడ్డి, రమేష్, తదితరులు ఉన్నారు.

ఇఫ్తార్ విందు





దుబ్బాక/సంగారెడ్డిరూరల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడిజిల్లాలో ఇఫ్తార్ విందులు జోరుగా సాగుతున్నాయి. దుబ్బాకలో ముస్లింలకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మంగళవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఆయన టోపీ ధరించి వారితో కలిసి ఇఫ్తార్ చేశారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లో రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు కలెక్టర్ క్రాంతి వల్లూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డీఆర్వో పద్మజారాణి, టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

రెడ్డిపల్లిలో స్వచ్ఛభారత్

నర్సాపూర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : నర్సాపూర్ మండలంలో రెడ్డిపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రతి వార్డులలో తిరుగుతు ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేతతో పాటు ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను స్థానికులకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో 85 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు.

35వ రోజుకు చేరిన దీక్ష

నర్సాపూర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): డంపుయార్డును వ్యతిరేకిస్తూ నిర్వహిస్తున్న దీక్ష మంగళవారం 35వ రోజుకు చేరింది. ఈ రోజు దీక్షలో అఖిలపక్షం నాయకులు గోడరాజేందర్, డి.అంజిగౌడ్, శ్రీనివాస్‌యాదవ్, బాలరాజ్, అర్జున్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

పుల్‌కల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 66 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను, అలాగే 8 సీఎం సహాయనిధి చెక్కులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మల్లన్నగారి దుర్గారెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, డీసీసీబీ మాజీ డైరెక్టర్ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా గీతా వార్షికోత్సవం

రామాయంపేట, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో గీతా మూడు దశాబ్దాల వార్షికోత్సవం సాగింది. మంగళవారం స్థానిక పురవీధుల్లో నగర సంకీర్తన నిర్వహించారు. భక్తులు చేరుకొని వేడుకల్లో పాల్గొని అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఇందులో భగవద్గీతా సేవాసమితి అధ్యక్ష, కార్యదర్శులు దినేష్ అంజయ్య, బాగిర్తిపల్లి చంద్రమౌళి, కైరం కొండ పెంటయ్య, పీ.చంద్రకళ, అనంతలక్ష్మి, స్వరూప, సుజాత, పల్లెర్ల లక్ష్మి, విజయలక్ష్మి, భూలక్ష్మి, తోట విఠల్, పల్లెర్ల రామలింగం, ముత్యాలు, నక్క నరేందర్ ఉన్నారు.

ఐకేపీ వీవోఏల అరెస్టు

చిన్నశంకరంపేట, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : ఐకేపీ వీవోఏల సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ కమిషనరేట్ ముట్టడికి వెళ్లకుండా వీవోలను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఇందులో వీవోఏలు నాగరాజు, శంకర్, శేఖర్, స్వప్న, సరిత, మాధవి ఉన్నారు.

రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తులు చేసుకోండి

సంగారెడ్డి రూరల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డి జిల్లాలో ఆర్థికంగా వెనుకబడిన తరగతులు (ఈబీసీ), బలహీనవర్గాల (ఈడబ్ల్యూఎస్)కు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని బీసీ అభివృద్ధి శాఖ అధికారి జగదీష్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఖేడ్‌లో అంబలి పంపిణీ

నారాయణఖేడ్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : జీఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఖేడ్ ఏరియా వైద్యశాల ఆవరణలో అంబలి పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మశ్చేందర్ సూచనతో ప్రతినిధులు పరశురాంరెడ్డి, శ్రీనివాస్‌సాగర్, తుకారం, రోగులతో పాటు సహాయకులకు అంబలిని అందజేశారు. సామాజిక సేవలో భాగంగా సంచార అంబలి కేంద్రాల ద్వారా ఖేడ్ నియోజకవర్గంలోని సంతలు, పీహెచ్‌సీలు, ప్రధాన చౌక్‌లు, బస్టాండ్ల వద్ద అంబలి పంపిణీ చేపట్టినట్టు మశ్చేందర్ తెలిపారు.

పంచాంగ పుస్తకావిష్కరణ

పెద్దశంకరంపేట, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : బ్రాహ్మణ సమాజ సేవా సంస్థ ఆధ్వర్యంలో పెద్దశంకరంపేటలోని శివాలయంలో మంగళవారం నూతన పంచాంగం పుస్తకాన్ని ఆవిష్కరించారు. బ్రాహ్మణ సమాజ సేవా సంస్థ నారాయణఖేడ్ నియోజకవర్గ అధ్యక్షుడు కిషన్‌రావు దేశ్‌పాండే, ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్‌రావు, ఉమ్మడి జిల్లా అర్చక సంఘం ఉపాధ్యక్షుడు గుడి చంద్రశేఖర్, బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు రాయల కృష్ణశర్మ, రామచంద్రచారి చేతులమీదుగా పంచాంగ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సంతోష్‌శర్మ, దిగిదర్‌శర్మ, నాగరాజుశర్మ, రామాచారి పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public is hereby inform that **Mrs Sri PATLOLLA JYOTHI, W/o Sri PATLOLLA VENKAT REDDY**, R/o. H-No:-1-130, MAREPALLY Vill, VIKARABAD District, Telangana State. **My Client M/s. SHRIRAM FINANCE LTD, SANGAREDDY Branch**, Sanga Reddy Dist with a Requesting to advance of Loan by **Mortgaging her Property.**

DESCRIPTION AND LOCATION OF THE PROPERTY.

All that the GI SHEET, in Sy. No.99/AF, adm. 2 ACRES, situated at JANGOAN Vill, PEDDAMUL Mdl, VIKARABAD District, and bounded by: **North:** PANADI, **South:** AGRICULTURE LAND OF RAFI, S/o MOHD KHAJA, **East:** AGRICULTURE LAND OF MOGULAPPA, **West:** AGRICULTURE LAND OF AZAM KHAN. Institution if having objections, Claims interest disputed for the above, intended transaction he/she/they may contact the undersign with document proof substantiating his/her / their objections claims details if disputes etc., within (3) days from the date of publication please take notice that if no objection claims are received within period prescribed above. My client will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

Sd/- Aravind Kulkarani
Advocate, Sangareddy
Ph: 8639166516

ఆటో కంటే కారే చౌక..!

● తక్కువ ధర ఉండడంతో ప్రజల మొగ్గు ● నష్టపోతున్న ఆటోడ్రైవర్లు

రామచంద్రాపురం, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : ఒకప్పుడు ఎక్కడైనా వెళ్లాలంటే ప్రజలు బస్సును ఆశ్రయించేవారు. కానీ చిన్నచిన్న ప్రాంతాలకు వెళ్లాలంటే మధ్య తరగతి ప్రజలు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. ఆటోల ధరలు తక్కువగా ఉండడమే ఇందుకు కారణం. అయితే ఈ మధ్యకాలంలో ఆటో చార్జీలు రెండింతలు చేయడంతో దాదాపు కారు ధరల వద్దకు చేరింది. దీంతో ప్రజలు చిన్నచిన్న ప్రయాణాలకు కూడా కార్లనే ఆశ్రయిస్తున్నారు. కారులో చిన్న కుటుంబం కూర్చోవచ్చు.. ఆటోలో ముగ్గురు ఇరుకుగా కూర్చోవాల్సి వస్తుంది.



హైటెక్ సిటీ నుంచి రామచంద్రాపురానికి చూపుతున్న ఆటో, కారు, బైక్‌ల ధరలు

ధరల్లో వ్యత్యాసం

ఊబర్‌లో హైటెక్‌సిటీ నుంచి రామచంద్రాపురంకు (ఊబర్ గో) రూ.214, గో సెడెన్(కొద్దిగా పెద్ద కారు) రూ. 218, ఆటో రూ.276, బైక్ రూ.128గా చూపింది. దీంతో ప్రయాణికులు కారు వైపే మొగ్గుచూపుతుండడంతో కారుకు డిమాండ్ పెరిగింది. దీనిమూలంగా ఆటోడ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. కొన్ని నెలల క్రితం వరకు ఆటోధరలు తక్కువగానే ఉండేవి. మోటార్ క్యాబ్‌ల సంస్థలు ఒక్కసారిగా ధరలను రెండింతలు పెంచాయి. దీంతో సంస్థల యజమానులు లాభపడుతున్నా... ఆటోల బుకింగ్ లేక డ్రైవర్లు ఖాళీగా కూర్చోవాల్సిన పరిస్థితి నెలకొంటుంది.

బుకింగ్‌లు పడిపోతున్నాయి



ఇదివరకు యాప్ సంస్థల ద్వారా రాకపోకలు సంతృప్తికరంగానే ఉండేవి. ఇటీవల ఆటో ధరలు భారీగా పెంచడంతో ప్రయాణికులు ఆటోలో ప్రయాణించడానికి సంకోచిస్తున్నారు.

\- దినాకర్, ఆటోడ్రైవర్

పాత పరిచాయాలతో నిలదొక్కుకుంటున్నా



ఈ మధ్యకాలంలో ఆటో బేరాలు తగ్గాయి. పాత పరిచయాలతో ఆటో నడుపుకుంటున్నా. ఆ రోజు నడుస్తుంది. కానీ ప్రస్తుతం పెద్దగా ఆదాయం లేదు. ఆటోడ్రైవర్ల ఉన్నతికి ప్రభుత్వం కృషిచేయాలి.

\- ఎలిసా, ఆటోడ్రైవర్

పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

● అధికారులకు డీపీవో ఆదేశం

మునిపల్లి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో పారిశుధ్య పనులపై పంచాయతీ అధికారులు, కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించి పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని బుదేరా, పెద్దగోపులారం, పోల్కంపల్లి గ్రామాలను సందర్శించి పారిశుధ్య పనులు, పంచాయతీ రికార్డులను పరిశీలించారు. అంతకుముందు బుదేరాలో ఎల్ఆర్ఎస్ పేమెంట్స్‌ను పరిశీలించి స్వయంగా పేమెంట్స్ చేయించి మాట్లాడారు. గ్రామపంచాయతీల్లో కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలన్నారు. అలాగే 100 శాతం ఎల్ఆర్ఎస్ పేమెంట్స్, ఇంటి పన్ను కట్టించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో డాక్టర్ హరినందన్‌రావు, ఎంపీవో అండాలమ్మ, పంచాయతీ కార్యదర్శులు నాగలక్ష్మి, అక్తర్, రవి ఉన్నారు.


బుదేరాలో ఎల్ఆర్ఎస్ పేమెంట్స్‌ను పరిశీలిస్తున్న డీపీవో సాయిబాబా

కలుషితమవుతున్న నారింజ జలాలు : నరోత్తం

జహీరాబాద్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొత్తూర్(బి) గ్రామశివారులో గల నారింజ ప్రాజెక్టులో కలుషిత నీరు చేరడంతో చేపలు మృతి చెందడంతో పాటు, పశువులు నీరుతాగలేని పరిస్థితి ఏర్పడిందని ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ నరోత్తం పేర్కొన్నారు. మంగళవారం కొత్తూర్(బి) గ్రామ శివారులోగల నారింజ ప్రాజెక్టును ఆయన పరిశీలించారు. 3 వేల ఎకరాలకు సాగునీరందించే లక్ష్యంతో ఏర్పాటుచేసిన ఈ ప్రాజెక్టును వినియోగంలోకి తీసుకురావడంలో పాలకులు, అధికారులు విఫలం కావడంతో రైతులకు అన్యాయం జరుగుతుందని విచారం వ్యక్తం చేశారు. పట్టణం నుంచి వెళ్తున్న డ్రైనేజీల వ్యర్థ జలాలు, సమీపంలో ఉన్న అల్లానా కర్మాగారం వదిలే వ్యర్థజలాలు నేరుగా నారింజ ప్రాజెక్టులోకి వెళ్లడంతో నీరంతా కలుషితమవుతుందన్నారు. రైతులు ఇబ్బందులు గుర్తించి, ప్రాజెక్టును పునరుద్ధరించి వినియోగంలోకి తీసుకురావాలని ఆయన కోరారు.


నారింజ ప్రాజెక్టులో నీటిని పరిశీలిస్తున్న నరోత్తం తదితరులు

పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి: టీఎన్జీవో

మెదక్ అర్బన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్ అన్నారు. ఈ విషయమై మంగళవారం కలెక్టర్ రాహుల్‌రాజ్‌ను కలిసి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. 2023-24 సంవత్సరంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో విధులు నిర్వర్తించిన అధికారులకు, సిబ్బందికి గౌరవం వేతనం, పంచాయతీ కార్యదర్శులు గ్రామాలభివృద్ధికి వెచ్చించిన పెండింగ్ బిల్లులు మంజూరు చేసేలా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్, సహాధ్యక్షుడు ఇక్బాల్‌పాషా, ఉపాధ్యక్షులు ఫజులొద్దీన్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు వినతిపత్రం అందజేస్తున్న టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్

న్యాయవాదులకు రక్షణ చట్టం తేవాలి

● సంగారెడ్డిలో న్యాయవాదుల విధుల బహిష్కరణ

సంగారెడ్డి క్రైం, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : న్యాయవాదులపై దాడులను అరికట్టేందుకు న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలని సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ.విష్ణువర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో న్యాయవాది ఇజ్రాయిల్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ సంగారెడ్డిలో న్యాయవాదులు మంగళవారం విధులు బహిష్కరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఇజ్రాయిల్‌పై దాడిచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అంబరీష్, కార్యవర్గ సభ్యులు లలిత, వినోద్, న్యాయవాదులు పాల్గొన్నారు.


విధులు బహిష్కరించి నిరసన తెలియజేస్తున్న న్యాయవాదులు

మట్టి టిప్పర్లు పట్టివేత

మనోహరాబాద్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): మట్టిని అక్రమంగా తరలిస్తున్న టిప్పర్లను పట్టుకున్నారు. ఎస్ఐ సుభాష్‌గౌడ్ వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని శివారులో సోమవారం రాత్రి మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం రావడంతో.. అక్కడి చేరుకుని మట్టి తరలిస్తున్న నాలుగు టిప్పర్లు, ఎక్స్‌కవేటర్, లారీని పట్టుకుని మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు.


మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో పట్టుకున్న మట్టి టిప్పర్లు

గ్రామాల అభివృద్ధికి తైబజార్లు అవసరం


గోమారం పంచాయతీలో నిర్వహిస్తున్న తైబజార్ వేలం

నిజాంపేట/శివ్వంపేట, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): గ్రామాలు అభివృద్ధి చెందాలంటే తైబజార్లు ఎంతో దోహదపడతాయని ఇన్‌చార్జి తహసీల్దార్ రమ్యశ్రీ పేర్కొన్నారు. మండల కేంద్రమైన నిజాంపేట పంచాయతీ తైబజార్ వేలం పాట మంగళవారం కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించారు. నిజాంపేట గ్రామానికి బండారి చంద్రం రూ.2.21 లక్షలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్ కొండల్‌రెడ్డి, వేలం పాటదారులు తదితరులు పాల్గొన్నారు. అలాగే శివ్వంపేట మండల పరిధిలోని గోమారం పంచాయతీ తైబజార్ వేలం ప్రత్యేకాధికారి, ఎంపీడీవో నాగేశ్వర్ ఆధ్వర్యంలో, ఎంపీవో తిరుపతిరెడ్డి సమక్షంలో నిర్వహించారు. గోమారం గ్రామానికి చెందిన దొంతి చందర్‌గౌడ్ రూ.1.27 లక్షలకు దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ, మాజీ సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రెండు వరుసల రోడ్డు నిర్మించాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శి నర్సమ్మ



వెల్దుర్తి - మెదక్ వరకు పాదయాత్ర చేస్తున్న దృశ్యం

వెల్దుర్తి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : వెల్దుర్తి నుంచి మెదక్ వరకు రెండు వరుసల రోడ్డు నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నర్సమ్మ, సీపీఎం మండల కార్యదర్శి గౌరి డిమాండ్ చేశారు. రెండు వరుసల రోడ్డు నిర్మించాలని మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో నాయకులతో కలిసి వెల్దుర్తి నుంచి మెదక్ వరకు పాదయాత్ర నిర్వహించి, మాట్లాడారు. వెల్దుర్తి నుంచి మెదక్‌కు వెళ్లేందుకు ప్రజలకు, ఉద్యోగులకు, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి రెండు వరుసల రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలి

కొల్చారం, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలని మాధవానంద సరస్వతీస్వామి అన్నారు. మండల కేంద్రమైన కొల్చారంలోని శివాలయ ఐదో వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. వంద లీటర్ల ఆవు పాలను శివలింగానికి అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆంజనేయస్వామికి లక్ష పుష్పార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా 1000 వడలను తయారుచేసి వివిధ విగ్రహాలకు నైవేద్యంగా సమర్పించారు.

నవోదయకు ముగ్గురు విద్యార్థుల ఎంపిక


శ్రీవిధిష్, సహస్ర, సాత్విక

మెదక్ అర్బన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): జవహర్ నవోదయకు ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. నవోదయ విద్యాలయంలో 6వ తరగతి ప్రవేశం కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్షా ఫలితాలను మంగళవారం విద్యాశాఖ విడుదల చేసింది. ఈ ఫలితాల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు శ్రీవిధిష్, సహస్ర, సాత్విక ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను ప్రతిభ కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ జీవన్ చారి అభినందించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

పెద్దశంకరంపేట/సంగారెడ్డి రూరల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : పెద్దశంకరంపేటకు చెందిన మహమ్మద్ ఇస్మాయిల్‌కు రూ.60 వేలు, మండల పరిధిలోని జూక్కల్ గ్రామానికి చెందిన సంగయ్యకు రూ.33 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూతురు శ్రేయారెడ్డి, పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, మాజీ ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధే తప్పా.. కాంగ్రెస్ పాలనలో శూన్యమని మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 42 మందికి రూ.14.42 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.వెంకటేశ్వర్లు, నర్సింలు, సంగారెడ్డి, కొండాపూర్ మండలాల అధ్యక్షులు చక్రపాణి, మ్యాకం విఠల్, నాయకయులు గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.


సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

కోహీర్/జహీరాబాద్/వెల్దుర్తి/మునిపల్లి/చిన్నశంకరంపేట/జోగిపేట రూరల్/శివ్వంపేట, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : గ్రామస్థాయిలో పని చేస్తున్న తమకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆశావర్కర్లు మంగళవారం కోహీర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని దహనం చేశారు. జహీరాబాద్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ జిల్లా నాయకుడు మైపాల్ ఆధ్వర్యంలో ఆశావర్కర్లు ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలోని బస్టాండ్ చౌరస్తా వద్ద సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ, సీఐటీయూ మండల కార్యదర్శి గౌరి పాల్గొన్నారు. మండల కేంద్రమైన మునిపల్లి రోడ్డులో ఆశావర్కర్లు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు రమేష్‌గౌడ్ మాట్లాడారు. చిన్నశంకరంపేటలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను ఆశావర్కర్ల సంఘం మండలాధ్యక్షురాలు ఆధ్వర్యంలో దహనం చేశారు. జోగిపేటలో హనుమాన్ చౌరస్తా వద్ద ప్రధాన రహదారిపై సీఐటీయూ అందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఆశాలు నిరసన చేపట్టారు. శివ్వంపేటలోని గాంధీ విగ్రహం వద్ద కళ్లకు గంతలతో ఆశావర్కర్లు నిరసన తెలిపారు.


కోహీర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఆశావర్కర్లు

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కొత్త బ్రాంచ్ ప్రారంభం

జహీరాబాద్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బీవోఎం) జహీరాబాద్‌లో నూతన శాఖను ప్రారంభించింది. హైదరాబాద్ జోనల్ మేనేజర్ జీఎస్‌డీ ప్రసాద్, డిప్యూటీ జోనల్ మేనేజర్ కేఈ. హరికృష్ణ మంగళవారం ఈ బ్రాంచ్‌ను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 75 బ్రాంచ్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని వారు హర్షం వ్యక్తం చేశారు. జహీరాబాద్ బ్రాంచ్ సేవలు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ శ్రీకర్ ప్రసాద్ పాల్గొన్నారు.


కొత్త బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న బీవోఎం ప్రతినిధులు

పర్యాటక కేంద్రంగా రాయసముద్రం


రాయసముద్రం చెరువు పరీవాహక ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ పుష్పానగేష్, అధికారులు

రామచంద్రాపురం టౌన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : కాలనీల మధ్యలో ఉన్న రాయసముద్రం చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని కార్పొరేటర్ పుష్పానగేష్ అన్నారు. మంగళవారం చెరువు పరీవాహక ప్రాంతంలో శుభ్రత పనులు ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 90 ఎకరాల పైచిలుకు విస్తీర్ణంలో చెరువు పరీవాహక ప్రాంతం ఉందని తెలిపారు. చుట్టుపక్కల కాలనీవాసులు ఉదయం సమయంలో వాకింగ్ చేస్తూ ఆరోగ్య పరిరక్షణకు కేంద్రంగా చెరువును మారుస్తున్నామన్నారు. ఇందుకు శుభ్రత పాటిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ సురేష్, విజయమోహన్, పవన్, విజయభాస్కర్ రెడ్డి, రాములుయాదవ్ పాల్గొన్నారు.

విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలి

● జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రమేష్


సంగారెడ్డి పట్టణంలోని సబిత ప్రతిభావంతుల పాఠశాలను సందర్శించిన జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రమేష్

సంగారెడ్డి క్రైం, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు మంచి విద్యాబోధన చేసి ఉన్నతులుగా తీర్చిదిద్దాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ సూచించారు. సంగారెడ్డి పట్టణంలోని సబిత ప్రతిభావంతుల పాఠశాలను మంగళవారం సందర్శించి మాట్లాడారు. విద్యార్థుల ఆరోగ్యం, వారి బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నం చేసిన వారిపై కేసు నమోదు చేయాలి

సంగారెడ్డి క్రైం, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : జోగిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పల్లె సంజీవయ్య కుమారుడు క్రాంతి, సోదరుడు బాలయ్యలపై హత్యాయత్నం చేసిన వెంకట మురళీకృష్ణపై కేసు నమోదు చేయాలని పలువురు ప్రజా సంఘాల నాయకులు ఎస్పీ పరితోష్ పంకజ్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. క్రాంతి, బాలయ్యలపై వెంకట మురళీకృష్ణ హత్యాయత్నం చేశాడని, అతడిని వెంటనే అరెస్ట్ చేసి ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని కోరారు. ఇందులో అంబేడ్కర్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు కొండాపురం జగన్, వివిధ సంఘాల నాయకులు దుర్గాప్రసాద్, బీరయ్యయాదవ్, జైపాల్‌నాయక్, చిత్తారి అనంతయ్య, మల్లేశం, పవన్, సురేష్, హనుమంత్, శ్రీనివాస్‌నాయక్, పల్లె సంజీవయ్య ఉన్నారు.

జోగిపేట బార్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

జోగిపేట, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): జోగిపేట మున్సిఫ్ కోర్టు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2025-26 సంవత్సరానికిగానూ అధ్యక్షుడుగా చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సార వెంకటేశంవర్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీనియర్ న్యాయవాదులు నారాయణరెడ్డి, క్రిష్టారెడ్డి, పీజే విఠల్‌రెడ్డి, సంగమేశ్వర్; జహంగీర్ రెడ్డి, హరినారాయణవర్మ, శ్రీకాంత్, లింగంయాదవ్, అవుసలి నవీన్ ముదిరాజ్ అభినందించారు.

ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు: సమత

జోగిపేట, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : ఆయిల్‌పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందొచ్చని అందోల్ మండల ఉద్యానవన శాఖాధికారి సమత పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని డాకూరు గ్రామ రైతు వేదికలో వ్యవసాయ, ఉద్యానవన శాఖల ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ సాగుపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శ్రీహరి, ఏఈవో శ్రీనివాస్, గోద్రెజ్ ఆయిల్‌పామ్ ఉద్యోగి శివారం, రైతుల కిరణ్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షురాలిగా సాయమ్మ



జోగిపేట, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర అధ్యక్షురాలిగా అందోలు మండలం కన్‌సాన్‌పల్లికి చెందిన సీసాయమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైంది. సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల్లో సాయమ్మ నేతృత్వంలో 26 మందితో కూడిన ఎన్‌పీఆర్‌డీ మహిళా విభాగం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర కోకన్వీనర్‌గా పటాన్‌చెరుకు చెందిన జయలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా మేరీలు ఎన్నుకోబడ్డారు.

ఇందిరమ్మ గృహాల అర్హుల జాబితాపై విచారణ

నారాయణఖేడ్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : ఖేడ్ మున్సిపల్ పరిధిలోని అర్హులకే ఇందిరమ్మ గృహాల మంజూరు చేయడానికి అధికారులు చర్యలు చేపట్టారు. మున్సిపల్ పరిధిలో 204 మందికి గృహాలు మంజూరయ్యాయి. మంగళవారం గృహ నిర్మాణశాఖ ఏఈలో సతీష్‌తివారి, సత్యనారాయణ మంజూరైన లబ్ధిదారుల జాబితాతో ఖేడ్ పట్టణంలో పర్యటించి వారు అద్దె గృహాల్లో ఉంటున్నారా, గృహాలు నిర్మించుకోవడానికి వారికి సొంత ఖాళీ స్థలాలు ఉన్నాయా.. లేవా అనే వివరాలు సేకరించారు. అర్హులైన లబ్ధిదారులు తమ ఆధార్‌కార్డుల ప్రతులను అందజేసి సహకరించాలని కోరారు.

పీఎఫ్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శిబిరాలు

పటాన్‌చెరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : ఉద్యోగ, కార్మికుల భవిష్యనిధి (పీఎఫ్) సమస్యల పరిష్కారానికి ఈ నెల 27న జిల్లావ్యాప్తంగా మూడు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని పటాన్‌చెరు పీఎఫ్ ప్రాంతీయ కమిషనర్ విశాల్‌అగర్వాల్ పేర్కొన్నారు. ఉదయం 9-30నుంచి సాయంత్రం 5-45వరకు నిర్వహిస్తున్న శిబిరాలను పీఎఫ్ ఖాతా వివరాలు, సరైన గుర్తింపు పత్రాలతో హాజరుకావాలన్నారు. పటాన్‌చెరు ఐడీఏలోని వెల్‌జన్ హైడ్రాలిక్ పరిశ్రమలో, కోహీర్ మండల పరిధిలోని దిగ్వాల్ పిరమిల్‌ఫార్మా పరిశ్రమలో, పాశమైలారం ఐడీఏలోని సింతోకెం ల్యాబ్స్ ప్రైవేటు లిమిటెడ్‌లో శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.